ఓటేసిన శతాధిక వృద్ధురాలు


ఓటు వేసేందుకు వస్తున్న రాజమ్మ

నేలకొండపల్లి: మండలంలోని బైరవునిపల్లి గ్రామంలో సోమవారం ఓ శతాధిక వృద్ధురాలు ఓటేసింది. గుండపనేని రాజమ్మ (100) కుటుంబ సభ్యులు వీల్ చైర్‌లో తీసుకొచ్చి ఓటు వేయించారు. నూరేళ్ల వయస్సులో ఓటు వేసినందుకు కుటుంబ సభ్యులు సంతోషం వ్యక్తం చేశారు.

ఓటేసి.. ఫొటోలు దిగే



ఖమ్మంమయూరిసెంటర్: లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసేందుకు ఓటర్లు ఆసక్తి చూపించారు. తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్ద బారులుదీరారు. ఓటు వేసిన అనంతరం పోలింగ్ కేంద్రాల బయట ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్ల వద్ద ఫొటోలు దిగారు. ఇక ఎస్‌ఆర్‌అండ్‌బీజీఎన్‌ఆర్ కళాశాలలో యువత కోసం ఏర్పాటు చేసిన ఆదర్శ ఓటర్ కేంద్రం వద్ద అధికారులు టెడ్డీలను ఏర్పాటు చేశారు. తల్లిదండ్రులతో కలిసి పోలింగ్ కేంద్రాలకు వచ్చిన చిన్నారులు ఆ టెడ్డీల వద్ద ఫొటోలు దిగేందుకు ఆసక్తి చూపించారు. యువ ఆదర్శ్ పోలింగ్ కేంద్రం వద్ద టెడ్డీలు ఓటర్లకు అభివాదం చేస్తూ అలరించారు.

సహకరించిన వారికి కృతజ్ఞతలు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలో వివిధ ఎన్నికల బూత్ లను సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, నాయకులు యర్రా శ్రీకాంత్, వై.విక్రమ్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఇండియా కూటమి అభ్యర్థికి మద్దతుగా నిలిచిన వివిధ పార్టీల కార్యకర్తలకు, ఓట్లు వేసిన ప్రజలందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

ముగిసిన పోలింగ్..



- ఆసక్తి చూపిన ఓటర్లు
- ఉదయం నుండే పోలింగ్ కేంద్రాల వద్దకు..
- పలుచోట్ల మొరాయించిన ఈవీఎంలు


ఖమ్మం నగరంలోని రామకృష్ణ విద్యాలయం పోలింగ్‌బూత్ వద్ద ఓటు వేసేందుకు బారులు దీరిన ఓటర్లు


ఓటు హక్కు వినియోగించుకున్న థర్డ్ జెండర్స్


తిరుమలాయపాలెం: పిండిప్రోలులో బందోబస్తు పర్యవేక్షిస్తున్న అడిషనల్ ఎస్పీ ప్రసాదరావు

ఖమ్మంమయూరిసెంటర్: లోక్‌సభ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఓటర్లు ఆసక్తి చూపించారు. ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని నియోజకవర్గంలోని రఘునాథపాలెం మండలంలోని పలు గ్రామాల్లో ఓటర్లు ఉదయం 6 గంటల నుండే క్యూలైన్ల వద్దకు చేరుకుని ఓటు వేసేందుకు వేచి ఉన్నారు. పోలీసుల బందోబస్త్ నడుమ ఎన్నికలు ప్రశాంతంగా ముగిశాయి. గత పార్లమెంట్ ఎన్నికలతో పోలిస్తే ఈ ఎన్నికల్లో ఓట్లు వేసేందుకు ఓటర్లు ఆసక్తి చూపించారు.

ఖమ్మంరూరల్: మండలంలో ఆయా పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేసేందుకు బారులు తీరారు. ఉండగా పోలేపల్లి, మంగళగూడెం శివారు కొత్తూరు, పటమటితండాల్లో ఈవీఎంలు మొరాయించడంతో పోలింగ్ అర్ధగంట ఆగిపోయింది. వెంటనే అధికారులు అడ్వాన్స్‌డ్‌గా ఉన్న ఈవీఎంలను తెప్పించి పోలింగ్ ప్రారంభించారు.

రఘునాథపాలెం: రఘునాథపాలెం మండలంలో 87.27 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. ఉదయం ఏడు గంటలకు ప్రారంభమైన పోలింగ్ సాయంత్రం ఆరు గంటల వరకు కొనసాగింది. మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో పర్యటించి పోలింగ్ సరళిని పరిశీలించారు. కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు.

నేలకొండపల్లి: మండలంలోని 85.54 శాతం పోలింగ్ శాతం నమోదైందని అధికారులు తెలిపారు. పోలింగ్ కేంద్రాలను కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు పోలింగ్ సరళి ని పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలను ఖమ్మం రూరల్ ఏసీపీ తిరపతిరెడ్డి సందర్శించారు.

కూసుమంచి: మండలంలో 87.5 శాతం పోలింగ్ నమోదైంది. పాలేరు మాజీ ఎమ్మెల్యే కందాళ ఉపేందర్‌రెడ్డి దంపతులు తమ స్వగ్రామం రాజుపేటలో ఓటు హక్కును వినియోగించుకున్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు పొంగులేటి ప్రసాదరెడ్డి, మాజీ ఎంపీ రామసహాయం సురేందర్‌రెడ్డి పలు గ్రామాల్లో పోలింగ్ సరళని పరిశీలించారు.

కామేపల్లి : మండలంలో ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్ ప్రక్రియ 4 గంటల వరకు కొనసాగింది. 76 శాతం పోలింగ్ నమోదైనట్లు తహసీల్దార్ సుధాకర్ తెలిపారు. సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యాన ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీస్ బందోబస్తే చేపట్టారు.

తిరుమలాయపాలెం: మండలంలోని 83.95 శాతం ఓటింగ్ నమోదైంది. మండలంలోని పోలింగ్ ప్రక్రియను లా అండ్ ఆర్డర్ అడిషనల్ ఎస్పీ ప్రసాదరావు, ఏసీపీలు తిరుపతిరెడ్డి, సుశీల్‌సింగ్‌లు పర్యవేక్షించారు. మండలంలోని పిండిప్రోలు 26వ పోలింగ్ బూత్‌లో పోలింగ్ ప్రారంభంలో మొరయించగా వెంటనే అధికారులు సరిచేసి మళ్లీ పోలింగ్ నిర్వహించారు.


ఖమ్మంమయూరిసెంటర్: ఓటు వేసిన మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్యే చంద్రావతి, మాస్‌లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు


పోలీసుల బందోబస్తు



సెల్ఫీ పాయింట్ వద్ద ఫొటోలు...


ఓటు వేసేందుకు వీల్ చైర్‌లో వస్తున్న వృద్ధులు


ఖమ్మంరూరల్: పల్లెగూడెం పోలింగ్ కేంద్రంలో..


కామేపల్లి: ముచ్చర్లలో మహిళలు..


కామేపల్లి: ఓటింగ్ సరళిని అడిగి తెలుసుకుంటున్న మాజీ ఎమ్మెల్యే హరిప్రియానాయక్


ఖమ్మం అర్బన్: ఢిల్లీ నుంచి ఓటేసేందుకు వచ్చిన సివిల్స్ విద్యార్థిని బానోత్ సుస్మిత


ఖమ్మం వన్‌టౌన్: ఓటు వేసిన కాంగ్రెస్ నగర అధ్యక్షుడు జావీద్


పోలింగ్ ముగిశాక ఈవీఎంలకు సీల్ వేస్తూ..


రఘునాథపాలెం: కోయచలకలో ట్రై సైకిల్ లేక దివ్యాంగుడిని ఎత్తుకొస్తున్న స్థానికులు


ఆదర్శ పోలింగ్ కేంద్రం వద్ద టెడ్డీ వేషధారులు


నేలకొండపల్లి: మంగాపురంలో..


రాజేశ్వరపురంలో ఏసీపీ తిరపతిరెడ్డి..


కూసుమంచి: ఓటు వేసిన మాజీ ఎమ్మెల్యే కందాళ దంపతులు


కూసుమంచి: పాలేరు ఆదర్శ పోలింగ్ స్టేషన్‌లో మహిళా ఓటర్లకు పూలు ఇచ్చి స్వాగతం పలుకుతున్న సిబ్బంది

నగరంలో సినిమాలు

తిరుమల	క్రిష్ణమ్మ
వినోద	బాక్, టిల్లు2
సాయిరాం	కింగ్ డమ్ ప్లానెట్
	అఫ్‌ద యాప్
ఆదిత్య	ప్రతినిధి 2
శ్రీనివాస	ఆ.. ఒక్కటీ అడక్కు

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	5
వంకాయ	26		20
బెండకాయ	36	పాలకూర	2
పచ్చిమిర్చి	74		10
కాకర	46	చుక్కకూర	2
బీర	70		10
దొండ	30	తోటకూర	2
పొట్లకాయ	40		10
చిక్కుడు	90	గోంగూర	2
గోరుచిక్కుడు	40		10
క్యాబేజీ	26	మెంతికూర	3
క్యాలీఫ్లవర్	20		20
ఆలుగడ్డ	34	కొత్తిమీర	1
చామగడ్డ	48		30
క్యారెట్	50	పుదీన	1
క్యాప్సికం	60		20

-ఖమ్మం వ్యవసాయం


పోలింగ్ కేంద్రం వద్ద రఘురాంరెడ్డి


చిమ్మపుడిలో పువ్వాడ..

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ఖమ్మంవన్‌టౌన్: ఖమ్మం లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థి రామసహాయం రఘురాంరెడ్డి సోమవారం ఖమ్మం స్తంభాద్రి లక్ష్మీనృసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో పోలింగ్‌కేంద్రాలను సందర్శించి ఓటింగ్ సరళిపై ఆరా తీశారు.

అదేవిధంగా రఘునాథపాలెం మండలంలోని చిమ్మపుడి గ్రామంలో ఓటింగ్ సరళిని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ పరిశీలించారు.

మొరాయించిన ఈవీఎం, వీవీప్యాట్

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని గాంధీనగర్ పాఠశాలలో ఏర్పాటు చేసిన 300 పోలింగ్ బూత్‌లో ఈవీఎం, వీవీప్యాట్ మొరాయించాయి. గంట పాటు అవి పని చేయకపోవడంతో అధికారులు మరో మిషన్‌ను తెప్పించి, ఓటింగ్‌ను ప్రారంభించారు. ఉదయం 8.15 గంటల నుంచి మిషన్ మొరాయించగా, 9.15 గంటలకు సిబ్బంది మరో మిషన్‌ను ఏర్పాటు చేశారు. దీంతో ఓటర్లు గంటకు పైగానే క్యూలైన్‌లో ఓటు వేసేందుకు వేచి ఉన్నారు.

ఈవీఎం సీజ్..

కామేపల్లి : మండలంలోని ముచ్చర్ల గ్రామంలోని 235 పోలింగ్ బూత్‌లో ఈవీఎం మిషన్‌లోని ఓ బటన్ లోపలికి వెళ్లడంతో ఈవీఎం మరమ్మతులకు గురైంది. దీంతో టెక్నీషియన్ ఈవీఎం మరమ్మతులు చేపట్టినప్పటికీ వినియోగంలోకి రాకపోవడంతో అధికారులు దానిని సీజ్ చేసి మరో ఈవీఎం ఏర్పాటు చేశారు. అప్పటి వరకు ఓటర్లు లైన్‌లో వేచి ఉన్నారు.


ఖమ్మంమయూరిసెంటర్: పోలింగ్ స్టేషన్‌లో క్యూలైన్‌లో వేచి ఉన్న ఓటర్లు

గోర్కి విజయఢంకా

ఖమ్మం సహకారనగర్: సీబీఎస్‌ఈ పదో తరగతి ఫలితాల్లో తమ విద్యార్థులు విజయఢంకా మోగించారని గోర్కి పబ్లిక్ స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి.గోర్కి తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 500 మార్కులకు పి.అక్షర 480మార్కులు, టి.దక్షిత 475, జి.గాయత్రి 474మార్కులు సాధించారన్నారు. వీరితో పాటు పలువురు విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించారన్నారు.

పరామర్శ

ఖమ్మంరూరల్: మండలంలోని గోళ్లపాడుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు తేజావత్ పంతుల నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి ఖమ్మంలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ఆస్పత్రికి వెళ్లి ఆయన్ను పరామర్శించారు. మంత్రి వెంట సాధు రమేష్‌రెడ్డి, ఎం.నాగేశ్వరరావు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

నూతన ఉత్సాహంతో..

సంతోషాన్ని వ్యక్తం చేసిన తొలిసారి ఓటు వేసిన యువత

- సెల్ఫీలు, పోస్టింగ్‌లు..

ఖమ్మంమయూరిసెంటర్/ ఖమ్మంగాంధీచౌక్: 18వ లోక్‌సభకు సోమవారం జరిగిన ఎన్నికల్లో యువత ఉత్సాహంగా పాల్గొని ఓట్లు వేశారు. తొలిసారి ఓటు హక్కు పొందిన యువత తమ ఓటు వేసి సంతోషాన్ని వ్యక్తం చేశారు. తమకు తొలిసారి వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు బయట ప్రాంతాల్లో చదువుకు వెళ్లిన యువత ఖమ్మంకు చేరుకొని తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. తల్లిదండ్రులతో కలిసి పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓట్లు వేశారు. పోలింగ్ కేంద్రాల వద్ద అధికారులు ఏర్పాటు చేసిన సెల్ఫీ పాయింట్‌ల్లో ఫొటోలకు ఫోజులు ఇచ్చి ఆనందపడ్డారు. దేశ భవితను చక్కదిద్దేందుకు తాము భాగస్వాములం అయామంటూ యువత పేర్కొన్నారు.


యువ ఓటర్లకు అభినందనలు తెలుపుతున్న టెడ్డీ వేషధారులు

అమెరికా నుండి వచ్చా..



నాకు తొలిసారి ఓటు హక్కు వచ్చింది. నేను ఎంఎస్ చదివేందుకు అమెరికాకు వెళ్లాను. ఓటు హక్కు రావడంతో మొదటి సెమిస్టర్ పరీక్షలు రాసి, ఓటు వేసేందుకు ఖమ్మంకు వచ్చాను. తొలిసారి వచ్చిన ఓటు హక్కును వృథాగా పోనివ్వకూడదనే లక్ష్యంతో ఇక్కడకు వచ్చాను. ఇక నుండి ప్రతీ ఎన్నికలో ఓటు వేస్తాను. తొలిసారి ఓటు వేయడం సంతోషంగా ఉంది.

– మామిళ్లపల్లి భావన, ఖమ్మం

ఆనందంగా ఉంది..



నాకు కొత్తగా ఓటు హక్కు వచ్చింది. వచ్చిన ఓటు హక్కును సద్వినియోగం చేసుకునేందుకు క్యూలైన్‌లో నిలుచుని ఓటు వేశాను. తొలిసారి ఓటు హక్కును వినియోగించుకోవడం ఆనందంగా ఉంది. మా నాయకుడిని మేమే ఎన్నుకునే హక్కు మాకు రావడం చాలా సంతోషాన్ని ఇచ్చింది.

– ఎం.వేదవర్షిత, ఖమ్మం

తొలిసారి ఓటు వేశా..



ఓటు హక్కు వచ్చిన వెంటనే ఎన్నికలు రావడంతో తొలిసారి ఓటు వేసే అవకాశం నాకు త్వరగా వచ్చింది. ఓటు హక్కు వినియోగించుకోవడం సంతోషాన్ని ఇచ్చింది. ప్రజాస్వామ్యంలో ఓటు చాలా విలువైనది. నాకు ఓటు వేసే అవకాశం రావడంతో చాలా ఆనంద పడ్డాను. తొలిసారి నేను వేసిన ఓటు జీవితాంతం గుర్తుండిపోతుంది.

– ముప్పా ఆశ్లేష చౌదరి, ఖమ్మం

ఓటు వేసి సెల్ఫీ తీసుకున్నా..



నాకు తొలిసారి ఓటు హక్కు రావడం, ఓటును వేయడం చాలా సంతోషంగా ఉంది. ఓటు వేసిన వెంటనే సెల్ఫీ తీసుకొని మా మిత్రులకు షేర్ చేశాను. అందరూ ఓటు వేసి సెల్ఫీ పెట్టాలని చెప్పాం. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలి. ఓటు వేసేందుకు పోలింగ్ బూత్‌లోకి వెళ్తుంటే కొత్త అనుభూతిలా అనిపించింది. ఓటు వేయడం చాలా సంతోషంగా ఉంది.

– కర్లకుంట సుష్మ, ఖమ్మం

భవిష్యత్‌ను గుర్తు చేసిన ఓటు



ఓటు హక్కును నమోదు చేసుకొని మే 13న సార్వత్రిక ఎన్నికల్లో తొలి ఓటు వేశాను. ఓటు ప్రాధాన్యత ఎంతో గొప్పది. ఓటు వేసే ముందు ఆలోచించా. ఓటు భవిష్యత్తును గుర్తు చేసింది. ఎన్నికల బరిలో ఉన్న రాజకీయ పార్టీలు, అభ్యర్థులు రూపొందించిన మ్యానిఫెస్టోలను చూశా. భవితకు ప్రయోజనం కలిగించే రాజకీయ పార్టీని, అభ్యర్థిని గుర్తించి ఓటు వేశా.

– పులకరం నాగశ్రీ, నాయుడుపేట, ఖమ్మం రూరల్ మండలం

ఆసక్తిని రేకెత్తించింది..



ఓటు హక్కును నమోదు చేసుకొని తొలిసారిగా ఓటు వేయటం ఎంతో ఆసక్తిని రేకెత్తించింది. ఓటు ఎలా వేయాలనేది మాధ్యమాల ద్వారా తెలుసుకున్నా. ఓటరు స్లిప్పు, గుర్తింపు కార్డుతో పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఓటు హక్కును వినియోగించుకోవటం కోసం లైన్‌లో నిలబడ్డా. ఎంతో అనుభూతిని కలిగించింది. అధికారి పేరు చదవగానే నేను భారత పౌరునిగా బాధ్యత గుర్తు వచ్చింది. ఎంచుకున్న వారికి ఆనందంగా ఓటు వేశా.

– పోలెబోయిన సాయితేజ, ఖమ్మం

అవగాహన వచ్చింది..



పార్లమెంటు ఎన్నికలు, పలు రాజకీయ పార్టీల మ్యానిఫెస్టోలు తదితర అంశాలపై అవగాహన వచ్చింది. ఎవరికి ఓటు వేయాలనేది ముందుగానే నిర్ణయించుకున్నా. ఓటరు స్లిప్పు, ఎన్నికల గుర్తింపు కార్డుతో పోలింగ్ స్టేషన్‌కు వెళ్లా. ఎప్పుడెప్పుడా ఓటు వేయాలని ఎదురు చూసి పోలింగ్ కేంద్రంలోకి వెళ్లి ఈవీఎం విధానంలో నిబంధనలకు అనుగుణంగా విజయవంతంగా ఓటు వేశా. ఎంతో ఆనందంగా ఉంది.

– వేగినాటి మనిదీప్, ఖమ్మం

చాలా సంతోషంగా ఉంది ..



కొత్తగా ఓటు వచ్చింది. తొలిసారి ఓటు వేయటం ఎంతో ఆనందంగా ఉంది. నేను హైదరాబాద్‌లో ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం చదువుతున్నాను. ఐదేళ్లకు ఒక సారి ఎన్నికలు జరుగుతుండటం.. అందులోనూ తొలిసారి ఓటు కావటంతో వినియోగించుకోవాలని ఇక్కడకు వచ్చాను. సెయింట్ జోసెఫ్ హైస్కూల్ పోలింగ్ కేంద్రంలో ఓటు హక్కు వినియోగించుకున్నాను. చాలా సంతోషం అన్పించింది.

– యాసిన్ మాలిక్, ఖమ్మం

అయ్యప్ప ఆలయంలో సహస్ర కలశాభిషేకం


సహస్ర కలశాభిషేకం నిర్వహిస్తున్న తాంత్రులు, అర్చకులు

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని శ్రీ శాస్తా దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం సహస్ర కలశాభిషేకం నిర్వహించారు. ప్రత్యేక తాంత్రులు, పూజారులు టీకే దామోదర్, పాకతిల్లం నారాయణన్ నంబూద్రి కలశాభిషేకం నిర్వహించారు. దేవస్థానం అధ్యక్షుడు చిల్లంచర్ల రాధాకృష్ణ, కార్యదర్శి రాయపూడి వెంకటరమణ, కోశాధికారి పసుమర్తి రంగారావు పాల్గొన్నారు.